క్లుప్తంగా

సూర్యగిరి ఎల్లమ్మకు పూజలు



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి భక్తులు బారుల తీరారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలో ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, బోనం నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు తానునాయక్



చందన చెరువు కట్టపై నివాళులు అర్పిస్తున్న గిరిజన సంఘం నాయకులు

మీర్‌పేట: తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి రజాకారుల చేతుల్లో వీరమరణం పొందిన పోరాట యోధుడు జటోత్ తానునాయక్ అని తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు ముడావత్ ధర్మానాయక్ అన్నారు. మంగళవారం మీర్‌పేట చందన చెరువు కట్టపై తాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లంబాడా హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాత్లావత్ శేఖర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పాండు నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ముడావత్ గోపినాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ప్రొఫెసర్ అంగోత్ శంకర్ నాయక్, మాన్యనాయక్ పాల్గొన్నారు.

నేడు పాడిరైతుల ధర్నా

ఆమనగల్లు: పట్టణంలో బుధవారం బీఆర్‌ఎస్, పాడిరైతుల ఆధ్వర్యంలో విజయ డెయిరీ పాడి రైతులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నట్లు పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీకి గతంలో పాలుపోసే రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత మూడు నెలలు గడుస్తున్నా పాలబిల్లులు చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిర్వహించే ఈ ధర్నాకు పాడిరైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పత్యానాయక్ కోరారు.

రేపు రాజకీయ పక్షాలతో సమావేశం

కడ్తాల్: రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలి

మంచాల: ఆరుట్ల నుంచి బోడ కొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఎం నాయకులు ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ వినోద్‌కుమార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు బాగ లేక పోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. వర్షాకాలం మరింత అధ్వానంగా మారి వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆరుట్ల నుంచి వయా చెన్నారెడ్డి గూడ మీదుగా బోడ కొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, స్వామి, చంద్రయ్య, పాండు, సురేష్, కృష్ణ, ప్రభాకర్, ప్రవీణ్, జంగయ్య, విక్రమ్, పరమేష్ పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ నుంచి గాలిగూడ బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనాల రాకపోలకు ఇబ్బందిగా మారింది. ఈ సందర్భంగా రోడ్డు రీబీటీ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి రాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చౌదరిగూడ మండలంలో రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయన్న విషయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి రోడ్డు రీబీటీ కోసం రూ.2కోట్లు మంజూరు చేశారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, ఆంజనేయులు, సలీం, గోబ్రియా నాయక్, సత్యనారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేషన్ అధికారులు



మీర్‌పేట: సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మేయర్ దుర్గ

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

'స్వచ్ఛతా హీ సేవ' ను విజయవంతం చేయాలని పిలుపు

- గ్రామాల్లో పరిసరాల శుభ్రతపై అవగాహన
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మీర్‌పేట: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి మేయర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్పొరేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎఫ్‌ఆర్‌ఓ సుధీర్, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కందుకూరు: ముచ్చర్లలో మొక్క నాటుతున్న అధికారులు, గ్రామస్తులు

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కందుకూరు: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకట్ సూచించారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని అధికారులు, సిబ్బంది మొక్కలు నాటి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సరితతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో స్వచ్ఛతా హీ సేవలపై మంగళవారం కార్పొరేషన్ అధికారులు బ్యానర్ పట్టుకొని వీధుల్లో తిరుగుతూ అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని ప్రజలను కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముందుకు వస్తున్న చెత్త సేకరణ ఆటోలలో తడి, పొడి చెత్త వేరుచేసి వేయాలని కోరారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

కడ్తాల్: రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు మంగళవారం చల్లంపల్లి గ్రామంలోని సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ 2013లో రూ.2 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించానని, అప్పట్లో సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమి ఇచ్చిన రైతుకు రూ.3లక్షలతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించామని గుర్తు చేశారు. కొన్ని రోజులుగా లో పవర్ కారణంగా చల్లంపల్లి, సాలార్‌పూర్ గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీశైలంగౌడ్, కొమురయ్య, రాజేందర్‌యాదవ్, మర్ల వెంకటేశ్, సాయిలు, గుర్క శ్రీశైలం, శివనందచారి, రామస్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

మహేశ్వరం ఇక మహానగరమే



సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, నేతలు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేఎల్లార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ ఏర్పాటు ద్వారా మౌలిక వసతులు పెరుగుతాయన్నారు. మహేశ్వరంను మున్సిపాలిటీగా చేసి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మహేశ్వరం మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చితే మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతుల కల్పన పెరుగుతుందని కేఎల్లార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కందుకూరు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, కాకి ఈశ్వర్‌ముదిరాజ్, నేనావత్ రాజునాయక్, కృష్ణానాయక్, లాజర్, పాండురంగారెడ్డి, బాల్‌రాజ్ పలువురు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్!

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్‌లో మ్యాన్‌హోల్ పగిలింది. దీన్ని పట్టించుకునే వారు లేరు. కొంగరకలాన్ చౌరస్తా నుంచి కొంగరకలాన్ తండాకు వెళ్లే దారిలో నడిరోడ్డుపై ఇలా ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని పట్టించుకుని మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధే ధ్యేయం

తలకొండపల్లి: గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తాగునీరు, మురుగు కాల్వలు, అండర్ డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజీల్లో మురికి నీరు పోక అధ్వాన్నంగా తయారయ్యాయి. మంగళవారం ఈ విషయం గురించి డోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. వెంటనే అండర్ డ్రైనేజీల నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు. అనంతరం తన సొంత డబ్బులను వెచ్చించి 10మేన్ హోల్ బిళ్లలను తెప్పించి గ్రామస్థులకు అందజేశాడు.



బాలాపూర్ గణనాథున్ని తిలకించేందుకు వచ్చిన భక్త జనం



శోభాయాత్రలో బాలాపూర్ గణనాథుడు

వైభవంగా నిమజ్జనోత్సవం

బడంగ్‌పేట్: బాలాపూర్ గణనాథున్ని చివరి దర్శనం చేసుకునేందుకు, శోభయాత్రను తిలకించేందుకు, ఆసక్తిగా కొనసాగే వేలం పాటను చూసేందుకు ప్రముఖులు, పెద్దలు, ప్రజలు, భక్తులు పోటెత్తారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, దైవాజ్ఞశర్మ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు రాఘవరెడ్డి, శశిధర్, కార్పొరేటర్లు, తదితరులు విచ్చేశారు. నవరాత్రులకు పూర్తి సహకారం అందించిన రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, బడంగ్‌పేట్ కమిషనర్ రఘు, జల్‌పల్లి కమిషనర్ వాణీరెడ్డి, భజన భక్తులకు పూర్తి సహకారం అందించిన జగన్‌రెడ్డి గురుస్వామికి, ఉత్సవ కమిటీకి అధ్యక్షత వహించిన కళ్లెం నిరంజన్‌రెడ్డి తదితరులకు ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ (గార్డెనియా గ్రోవ్ విల్లాస్ రాంకీ డిస్కవరి సిటీ)లో నవరాత్రులు సందర్భంగా ప్రతిష్ఠించిన మట్టి గణపతికి నిమజ్జనం నిర్వహించారు.

కందుకూరులో..

కందుకూరు: మండల పరిధిలో కొలువైన గణనాథులను గ్రామాల్లోని భక్తులు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, కోలాటాల నడుమ నిమజ్జనానికి తరలించారు.



బడంగ్‌పేట్: గణనాథుడి ముందు చిన్నారుల ఉత్సాహం



హుడాకాంప్లెక్స్: గణపతులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, దేప భాస్కర్‌రెడ్డి



కందుకూరు: రూ.1.46లక్షలకు లడ్డూ దక్కించుకున్న మహేందర్



తుక్కుగూడ: నిమజ్జనంలో పాల్గొన్న రాంకీ విల్లా వాసులు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



కందుకూరు తహసీల్దార్ కార్యాలయంలో..

మీర్‌పేట: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి మంగళవారం మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చందన చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేసి పూలమాల వేశారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, నాయకులు భూపేశ్‌గౌడ్, రాజ్‌కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కెనడాలోని సరస్సులో ఈతకు వెళ్లి మృతి చెందిన మీర్‌పేటకు చెందిన ప్రణీత్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వీలైనంత త్వరగా మృతదేహాన్ని నగరానికి తీసుకొచ్చేందుకు గాను ఆర్‌జీఐఏ, ఎంబసీ అధికారులతో మాట్లాడుతానని మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలిపారు.

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు, కౌన్సిలర్ విలాస్, నాయకులు సుధాకర్, శివయ్య, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: కందుకూరు తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయం ఎదుట తహసీల్దార్ గోపాల్, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్రత్యేకాధికారి వెంకట్, ఎంఈఓ కార్యాలయంలో ఎంపీడీఓ సరిత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు.

కందుకూరు: కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవానికి మంగళవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డితో పాటు స్థానిక నాయకులు పలువురు హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.కృష్ణనాయక్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, సరికొండ జగన్, దంతోజు నర్సింహాచారి, సరికొండ పాండు, తాళ్ల వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి



తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో..



కందుకూరు: సాయిరెడ్డిగూడలో జెండా ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

వైభవంగా విశ్వకర్మ జయంతి



కందుకూరు: రాచులూరులో ర్యాలీలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు

మహేశ్వరం: మండల పరిధిలోని తుమ్మలూరులో విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం విశ్వకర్మలు భక్తిశ్రద్ధలతో పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం గ్రామంలో విశ్వకర్మలు యంత్రాలు, పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పల్లకీసేవ నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ సంఘం నాయకులు పాలోజు అశోక్ చారి, మధుచారిలు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తుమ్మలూరు విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శంకరాచారి, ఉపాధ్యక్షుడు రవీందర్‌చారి, సంఘం నాయకులు రాజుచారి, కృష్ణచారి, అశోక్‌చారి, కుమార్‌చారి, ధనంజయ్యచారి, పాండుచారి, వీరాచారి, శ్రీనివాస్‌చారి, దేవాచారి పలువురు పాల్గొన్నారు.

కందుకూరు: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బేగంపేట, రాచులూరు మీదుగా కందుకూరు చౌరస్తా వరకు విశ్వకర్మ భారీ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డి.విష్ణు, డి.రాములు, రమేశ్‌చారి, సురేశ్‌చారి, జ్ఞానేశ్వర్‌చారి, డి.రాజుచారి, జగదీశ్‌చారి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకులమైలారంలో..

ఆకులమైలారంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తల్లోజు వెంకటాచారి, బొడ్డుపల్లి రమేశ్‌చారి, జంగయ్య, నరేందర్‌చారి, శ్రీశైలం, జగన్‌చారి, పాండు, నవీన్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం: తుమ్మలూరులో విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేస్తున్న విశ్వకర్మలు